# డల్లాస్‌లో ఘనంగా ఉగాది



డల్లాస్: ఉత్తర టెక్సాస్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని డల్లాస్‌లో ఈ నెల 4న శ్రీ విరోధినామ నూతన సంవత్సర వేడుకలను ఏలేసెన్‌లోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేయి మంది వరకు పాల్గొన్నారు. పంచాంగశ్రవణం, కవిసమ్మేళనంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీలత సూరి, రూపబండా, పద్మా సోంటీ, కల్యాణి ఆవుల తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గతనెలలో సెయింట్ లూయిస్‌లో జరిగిన విద్యార్థుల రోడ్డు ప్రమాద సమయంలో అసోసియేషన్ చేపట్టిన సహాయకార్యక్రమాలను టాంటెక్స్ అధ్యక్షుడు డాక్టరు శ్రీధర్‌రెడ్డి కొర్సపాటి అభినందించారు. కోశాధికారి శేషారావు 700 డాలర్లను తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూరకి అందించారు. నవీన్ దలవాయి రూపొందించిన మ్యూజిక్ సీడీని ప్రసాద్ విడుదల చేశారు. డల్లాస్ అటా కో ఆర్డినేటర్ సతీష్‌రెడ్డి, ఎవరెస్ట్ హైట్స్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ మిటాని, రామ్ యలమంచిలి, రాండీబ్రాడ్‌షా, వెంకటరెడ్డి, శీలంరెడ్డి. కర్రావెంకట్ తదితరులకు ఈ సీడీలను అందించారు. ఎన్. ఎం. ఎస్‌రెడ్డి, కల్యాణి సిద్ధార్థ, బాస్కర్ రాయవరం ఆధ్వర్యంలో టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులు గాయత్రి, దివ్యా, కృష్ణచైతన్య, గిరి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.